సాక్షి
వైఎస్ఆర్ జిల్లా

గురువారం । 7 । ఆగస్టు । 2025



ప్రతిభ చూపితే.. భవిత మీదే!
విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొం దించేందుకు, వారిలో దాగిన సృజనాత్మక ఆలోచలు, ఆవిష్కరణల వైపు ప్రోత్సహించేం దుకు ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయి. -8లో



భక్తిభావంపై రాజకీయ కుట్ర
కూటమి నేతల కక్ష పూరిత రాజకీయాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. తమ రాజ కీయ ప్రాబల్యం నిరూపించుకునేందుకు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. -8లో

గరిష్టం/కనిష్టం
35.9/26.4

వాతావరణం
జిల్లాలో బుధవారం 26.4 – 35.9 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.4 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్

అరాచకానికి పరాకాష్ట!

టీడీపీ నేత బీటెక్ రవి బరి తెగిస్తు న్నారు. జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తన సతీమణిని అభ్యర్థిగా నిలబెట్టిన ఆయన గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పచ్చని పల్లెల్లో అల్లకల్లోలం సృష్టిస్తూ విష సంస్కృతికి తెర తీస్తున్నారు. ఆది నుంచి హత్యా రాజకీయాల్నే నమ్ముకున్న బీటెక్ రవి తాజాగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని అరాచకం చేస్తున్నారు.

- నాడు ఎంపీపీ పదవి కోసం హత్యా రాజకీయాలు!
- తాజాగా పులివెందులలో ఎంట్రీలోనూ ఇదే సంస్కృతికి బీజం
- పట్టణ ప్రశాంతత కలుషితం అవుతోందని ప్రజాస్వామ్యవాదుల ఆవేదన
- లోకల్ నాయకులకు అవకాశం ఇవ్వకుండా రంగప్రవేశం వెనుక అతి పెద్ద స్కెచ్



టీడీపీ నేతల దాడులలో గాయపడిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌ను పరామర్శిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

సాక్షి టాస్క్‌ఫోర్స్: టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి అరాచ కానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు. గతంలో ఎం పీపీ పదవి కోసం హత్యా రాజకీయాలు చేసిన ఆయన తాజాగా పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్ని కలు కేంద్రంగా అల్లకల్లోలం సృష్టిస్తున్నారు. భౌతిక దాడులు.. హత్యాయత్నం ఘటనలు వరుసగా తెర పైకి వస్తున్నాయి. తీవ్ర ఘర్షణలు..అల్లర్లు సృష్టిం చేందుకే నియోజకవర్గ వ్యాప్తంగా కొంతమందిని బ్యాచ్‌లుగా ఎంపిక చేసి.. ఎంచుకున్న వారిపై హత్యాయత్నానికి కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవికి హైటెక్ తెలివితేటలు అధికమని ఆయన సన్నిహితులు వ్యాఖ్యానిస్తుం టారు. అది నిజమని పలుమార్లు రుజువైంది. 2001 స్థానిక సంస్థల ఎన్నికల్లో సింహాద్రిపురం ఎంపీపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మా రామలింగారెడ్డి ఎన్నిక య్యారు. ఒకే ఒక ఎంపీటీసీ సభ్యుడి ఆధిక్యతతో ఆయన విజయం సాధించారు. మెజార్టీ సభ్యుడిగా ఉన్న కొమ్మారామలింగారెడ్డి హత్యతో ఎంపీపీ ఖాళీ ఏర్పడితే ఆస్థానం గెలుపొంది చేజిక్కించుకోవచ్చునే ఎత్తుగడను బీటెక్ రవి ప్రయోగించారు. వెరసి ఎం పీపీ కొమ్మా రామలింగారెడ్డి హత్య తెరపైకి వచ్చిం దని విశ్లేషకులు వివరిస్తున్నారు. ఆపై ఏర్పడ్డ ఫ్యాక్ష న్ నేపథ్యంలో ప్రతీకార హత్యలు లేకపోలేదు.

ఇంటి వాస్తు కోసం రోడ్డుకు అడ్డంగా గోడ ఏర్పాటు

కసనూరు గ్రామానికి చెందిన బీటెక్ రవి సింహాద్రిపురంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. నూతనంగా నిర్మించుకున్న ఇం టికి పరమడ వైపు రోడ్డు ఉంది. రోడ్డు అడ్డంగా గోడ కట్టారు. కారణమేమంటే వాస్తుకు అను వుగా రోడ్డుకు అడ్డంగా గోడ కట్టేశారు. అటువైపు ఇళ్లున్న వాళ్లంతా గగ్గోలు పెడుతున్నారు. బీటెక్ రవి అనుచరులు దాడులు చేస్తా రనే భయం వారిని బాహాటంగా ప్రశ్నించకుండా చేసింది. ఫలితంగా రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించినా చూస్తుండిపోయిన దుస్థితి నెలకొంది.



జెడ్పీటీసీ ఎంట్రీలోనూ అదే పరిస్థితి...

సింహాద్రిపురానికి చెందిన బీటెక్ రవి తన సతీమణి లతాను పులివెందుల జెడ్పీటీసీగా పోటీ చేయించడం వెనుక పెద్ద వ్యూహమే ఉన్నట్లు తెలుస్తోంది. పులివెం దుల పట్టణం, రూరల్‌లో దందాలు, సెటిల్‌మెంట్లు మొత్తం వ్యవహారం గుప్పిట్లోకి తెచ్చుకునేందుకు వ్యూహాత్మకంగా అడు గులు వేసినట్లు సమాచా రం. స్థానికంగా టీడీపీ నేతలు పోటీకి ఆసక్తిగా ఉన్నా, బీటెక్ రవి తన కుటుంబ సభ్యుల్ని పోటీలో దింపడం వెనుక ఈ ప్రాంతంపై పట్టు సాధించాలనే తపన అధికంగా ఉం దని విశ్లేషకులు భావిస్తున్నారు. వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డి లోకల్. ఇక టీడీపీ అభ్యర్థి మారెడ్డి లత నాన్ లోకల్ అయినప్పటికీ పోటీకి ఆసక్తి చూపడం వెనుక బహుళ ప్రయోజనాలు న్నట్లు పలువురు వెల్లడిస్తున్నారు.

పులివెందుల ప్రశాంతతకు భంగం...

ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇక్కడి ప్రజలు, రైతులు కక్షలకు దూరంగా ఉండి పూర్తిగా వ్యవసాయం బాటప ట్టారు. అందుకు అనువైన పరిస్థితులు మహానేత కల్పించారు. మెట్ట ప్రాంతానికి సాగునీరు వచ్చి చేరింది. ఆదాయం కళ్లు చూడడం, క్రమేపి ప్రశాంత వాతావరణానికి జనాలు అలవాటు పడ్డారు. 2004 నుంచి 2024 వరకూ పులివెందు లలో ప్రశాంత వాతావరణం కొనసాగేది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశాంత తకు భంగం ఏర్పడింది. తాజాగా జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అది మరింత ఎక్కువైంది. మంగళ వారం రాత్రి సైదాపురం సురే ష్‌కుమార్‌రెడ్డి, అమరేష్‌రెడ్డి టార్గెట్‌గా హత్యాయత్నం చేశారు. బుధవారం మధ్యాహ్నం నల్లగొం డుగారిపల్లెలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, వేల్పుల రామలింగారెడ్డి టార్గెట్‌గా హత్యాయత్నం చేశారు. టీడీపీ మూకలు బరితెగించి గ్రామస్తుల సమక్షంలోనే వేల్పుల రామలింగారెడ్డి హత్యకు విశ్వయత్నం చేశారు. పెట్రోల్ పోసి నిలువునా అంటించడానికి ప్రయత్నిం చారు. వాహనాలు ధ్వంసం చేశారు. అద్దాలను సమ్మెటతో పగలగొట్టి వాహనంలోకి పెట్రోల్ చల్లారు. తీవ్ర భయాందోళనలు సృష్టించారు. నల్లగొండుగారిపల్లె గ్రామస్తులు అడ్డుగా నిలవడంతో వేల్పుల రామలింగారెడ్డి ప్రాణాలతో బతికిపోయారని ప్రత్యక్ష సాక్షులు వివరిస్తున్నారు. ఇవన్నీ పరిశీలిస్తే అరాచకానికి నిలువెత్తు రూపంగా బీటెక్ రవి నిలుస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

అసలేం జరుగుతోంది!

- వరుసగా హత్యాయత్న ఘటనలు జరుగుతున్నా పట్టించుకోని పోలీస్ శాఖ
- ఒక్క జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో ఇంత అల్లకల్లోలమా?
- ప్రజల మాన ప్రాణాలు రక్షణ పక్కనబెట్టి 'జీ..హుజూర్' అంటున్న ఖాకీలు!



సాక్షి టాస్క్‌ఫోర్స్: ఒక్క మండలం. కేవలం 10,800 ఓట్లు ఉన్న ప్రాంతం. ప్రజల మాన ప్రాణాలు రక్షించేందుకు రక్తాన్నైనా చిందిస్తామని ప్రతినబూనిన పోలీసు అధికారులంతా ఉన్నారు. అయినా అల్లర్లు జరుగుతూనే ఉన్నాయి.. వరు సగా హత్యాయత్నం ఘటనలు తెరపైకి వస్తు న్నాయి. అంత చిన్న ఏరియాలో ఉప ఎన్నికలు సజావుగా నిర్వహించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం.. పోలీస్ శాఖ ఉంది. నవ్విపోదు రుగాక, నాకేటి సిగ్గు అన్నట్లుగా కొంతమంది పోలీసు అధికారులు వ్యవహరిస్తున్న ధోరణి కార ణంగా మొత్తం వ్యవస్థకే మచ్చ వస్తోంది.

- జిల్లాలో ఎస్పీ, అడిషనల్ ఎస్పీలు ఇద్దరు, 9మంది డీఎస్పీలు, 48మంది సీఐలు, 98 మంది ఎస్‌ఐలు, 1600మంది సివిల్ పోలీసులు, 580 మంది ఏఆర్ పోలీసులు కొలువై ఉన్నారు. సరిగ్గా 2,333 మంది విధుల్లో ఉన్నారు. కాగా పులివెం దుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలు వచ్చా యి. ఈ రెండు చోట్ల ఎన్నికలు సజావుగా జరిగేలా చూడడం పోలీసు యంత్రాంగానికి చేతకావడం లేదంటే తప్పులో కాలేసినట్టే. వ్యవస్థలో నెలకొన్న లోపభూయిష్టం కారణంగా కొంతమంది అధికా రులు అధికార పార్టీకి తొత్తులుగా మారడంతోనే అల్లకల్లోలాలు తెరపైకి వస్తున్నాయి. మంగళ వారం హత్యాయత్నం ఘటన చోటుచేసుకోగా, కేసు నమోదుతో సరిపెట్టారు. నిందితులు పులివెం దులలోనే తిష్టవేసి మరో హత్యాయత్నం ఘటనకు పాల్పడ్డారు. ఈ మొత్తం వ్యవహారానికి కొంత మంది పోలీసుల ఏకపక్ష చర్యలే అసలు కారణం గా విశ్లేషకులు వెల్లడిస్తున్నారు.

బైండోవర్ కేసులతో మొదలు....

ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వ హించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం సముచితమే. కానీ..ఏకపక్ష చర్యలే అభ్యంతరకరం .ఇప్పటికీ పులివెందుల రూరల్ మండలంలో 100మందికిపైగా బైండోవర్ చేశారు. తెలుగు దేశం వారిని అసలు బైండోవర్‌కు పిలవలేదు. వైఎ స్సార్‌సీపీ నేతల్ని మాత్రమే బైండోవర్ చేయిస్తు న్నారు. పులివెందుల మండలంలో పోలింగ్ నిర్వ హిస్తుంటే నియోజకవర్గ వ్యాప్తంగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు. అదీ కూడా ఇరుపక్షా లను చేయడం లేదు. టార్గెట్‌గా వైఎస్సార్‌సీపీ నేత ల్ని ఎంచుకున్నారు. పోలీసుల ఏకపక్ష చర్యలకు ఈవ్యవహారం మరో ఉదాహరణగా నిలుస్తోంది.

కొరవడిన సమర్థవంత అధికారుల స్ఫూర్తి

జిల్లాలో ఎందరో నిష్ణాతులైన పోలీసు అధికా రులు విధులు నిర్వర్తించారు. వారిలో గుర్తుం డిపోయే అధికారులు కొందరే. ఇటీవల కాలం లో ఎస్పీలుగా పనిచేసి, సమర్థవంత అధికారుల పేర్లు పరిశీలించాల్సి వస్తే, బాపూజీ అట్టాడా, పీహెచ్‌డీ రామకృష్ణ, అభిషేక్ మహంతి, హర్ష వర్ధన్‌రాజు తదితర అధికారులు జిల్లా వ్యాప్తం గా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం లేకుండా చేపట్టారు. కాగా తాజాగా పులివెందులలో ఒక జెడ్పీటీసీ ఎన్నికను సమర్థవంతంగా నడిపించ లేకపోవడం ప్రజాస్వామ్యవాదులకు ఆశ్చర్యం కల్గిస్తోంది. ఇప్పటికీ జిల్లాలో ఎంతోమంది నిష్ణా తులైన అధికారులు ఉన్నప్పటికీ పులివెందు లలో వరుస ఘటనలు తలెత్తుతున్నాయి. ప్రజ లకు భయాందోళనలు అధికమయ్యాయి. దుం డగులు పోలీసు వ్యవస్థకు సవాల్‌గా నిలుస్తు న్నా.. కట్టడి చేయడంలో స్థానిక అధికారులు, ఆపై జిల్లా పోలీసు యంత్రాంగం వైఫల్యం తేట తెల్లమవుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

న్యూస్‌రీల్

బ్యాలెట్ బాక్స్‌లపై శిక్షణ



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ, రిటర్నింగ్ అధికారి ఓబులమ్మ

కడప సెవెన్‌రోడ్స్: ప్రిసైడింగ్ అధికారులకు బ్యాలెట్ బాక్స్ వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని జెడ్పీ సీఈవో – రిట ర్నింగ్ అధికారి ఓబులమ్మ తెలిపారు. బుధ వారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రిసై డింగ్ అధికారులకు, ఏపీఓలకు బ్యాలెట్ బాక్స్‌ల వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో సి.ఓబులమ్మ, పులివెందుల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంక టపతి, ఒంటిమిట్ట అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ రంగస్వామి, డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ వి.విజయలక్ష్మి, వి.రామాంజనేయులు , రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కడప కార్పొరేషన్: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా, పీలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన షేక్ షాకీర్‌ను రాష్ట్ర మైనార్టీ విభాగం సంయుక్త కార్యదర్శిగా నియ మించారు. ఈమేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

రైతులందరికీ యూరియా అందజేస్తాం



రికార్డులు పరిశీలిస్తున్న జేడీఏ చంద్ర నాయక్

వేంపల్లె: జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేదని, రైతులందరికి అందిస్తామని వ్యవ సాయ శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్ర నాయక్ పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని ఎరు వుల దుకాణాలను వ్యవసాయ శాఖ జాయిం ట్ డైరెక్టర్ చంద్ర నాయక్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ జిల్లాలో వరి నాట్లు సాగు చేస్తుండడం తో యూరియా ఎక్కువగా అవసరం అవుతోం దన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఎరువులు ఆర్ఎస్‌కే, ప్రైవేటు డీలర్లు వద్ద అందుబా టులో ఉంటాయన్నారు. యూరియాతోపాటు భాస్వరం, పొటాషియం ఎరువులను తప్పకుం డా వేయాలని రైతులకు సూచించారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ అధికారి శివశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

వరుస దాడులు అమానుషం



టీడీపీ నేతల దాడులకు నిరసనగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్సార్ సీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు

- వైఎస్ అవినాష్‌రెడ్డి విమర్శ
- పులివెందులలో నిరసన ర్యాలీ

పులివెందుల: వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల మండల జెడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా వైఎస్సా ర్‌సీపీ నాయకులపై వరుస దాడులు, బైండోవర్ కేసుల నమోదు అమానుషమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బుధవారం విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఇలాంటి ఘటనలు పునరావృ తం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. టీడీపీ అల్లరి మూకల దాడుల నేపథ్యంలో అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు పులివెందులలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పట్టణంలోని మెయిన్ రోడ్డు మీదుగా పోలీస్‌స్టేషన్ వరకు సాగింది. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయ కులు పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఎంపీ వైఎస్ అవి నాష్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భం గా ఆయన ఏమన్నారంటే.. ''గత రెండు రోజు లుగా వైఎస్సార్‌సీపీ నాయకులు, సానుభూతి పరులపై తీవ్రమైన భౌతిక దాడులు, హత్యాయ త్నాలు జరుగుతున్నాయి. ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యకర్త అమరేష్‌లపై మంగళవారం దాడి జరిగింది. ఇవాళ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, అదేవిధంగా వేముల మండల నాయకుడు వేల్పుల రామలింగారెడ్డి, వారి అనుచ రుల మీద దాడి జరిగింది. దాడి జరుగుతున్న పద్ధతి డెకాయిట్స్ బస్సు రాబరీ చేసే విధంగా ఉం ది. నల్లగొండువారిపల్లె గ్రామస్తులు అడ్డుకోకపోతే రాము, రమేష్ యాదవ్ ప్రాణాలతో ఉండేవారు కాదు. వైఎస్సార్‌సీపీని వదిలి దేశం పార్టీకి మారిన పులివెందుల వైస్ ఎంపీపీ విశ్వనాథరెడ్డిని అదేమని అడిగితే 'నరుకుతాం' అన్నారని తప్పుడు కేసులు పెట్టించడం దారుణం. అమలు చేయలేని హామీ లతో అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులు, రానున్న ఎన్నికల్లో గెలుస్తామన్న విశ్వాసం లేకే దాడులకు పాల్పడుతూ తప్పుడు పద్ధతుల్లో గెలుపు మార్గాన్ని వెతుక్కుంటున్నారు. అధిష్టానం నుంచి ఒత్తిడి రావడంతో బీటెక్ రవి అనుచరులు గెలుపుకు తప్పుడు మార్గాలను ఎంచుకుంటున్నారు. పార్థ, అతని తమ్ముడు, బీటెక్ రవి తమ్ముడు జయ భరత్‌ల ఆధ్వర్యంలో రాము, రమేష్‌లపై దాడి జరిగింది. వీరందరిని అరెస్టు చేస్తేనే ఈ ప్రభుత్వానికి, పోలీసు లకు చిత్తశుద్ధి ఉన్నట్లు భావిస్తాం. మా సంయమనం బలహీనతగా భావించద్దు. ఇక వైఎస్సార్‌సీపీ నాయ కులపై గడిచిన మూడు రోజులుగా వందల సం ఖ్యలో బైండోవర్ కేసులు నమోదయ్యాయి. తమ పోరాటం పోలీసులతోనా లేక తెలుగుదేశం పార్టీ తోనా అన్నది అర్థంకాని పరిస్థితి నెలకొంది'' అని పేర్కొన్నారు. పోలీసులు, ప్రభుత్వం, ఎన్నికల కమి షన్ ఈ దాడులపై స్పందించాల్సిన అవసరం ఉం దని అవినాష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో సీఐల బదిలీలు

కడప అర్బన్: కర్నూలు – కడప రేం జ్ పరిధి లో 36 మం ది సీఐలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులను జారీ చేశారు. వీరిలో వైఎస్ ఆర్ జిల్లాలో బదిలీ అయి న 12 మంది సీఐ వివరాలు ఇలా ఉన్నాయి.

సీఐ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ అయిన స్థానం
జి. సుబ్బారావు	ఆదోని ట్రాఫిక్ యూపీఎస్	వి.ఆర్, కడప
ఎస్. క్రిష్ణయ్య	డీసీఆర్‌బీ, నంద్యాల	వి.ఆర్, కడప
పి.నరేష్‌బాబు	ఎర్రగుంట్ల, యూపీఎస్	జమ్మలమడుగు యూపీఎస్
ఎస్. లింగప్ప	జమ్మలమడుగు, యూపీఎస్	బద్వేల్ యూపీఎస్
ఎం. రాజగోపాల్	బద్వేల్ యూపీఎస్	ప్రొద్దుటూరు ట్రాఫిక్ యూపీఎస్
సి.భాస్కర్ రెడ్డి	వి.ఆర్. కడప	జమ్మలమడుగు రూరల్ సర్కిల్
ఎస్.విశ్వనాథ్‌రెడ్డి	రాయచోటి ట్రాఫిక్ యూపీఎస్	ఎర్రగుంట్ల యూపీఎస్
ఏ.సురేష్‌రెడ్డి	వి.ఆర్, కడప	సోషల్ మీడియా సైబర్‌సెల్, కడప
పి.రాజా	రాజంపేట యూపీఎస్	కొండాపురం సర్కిల్
బి. నాగార్జున	విఆర్, కడప	రాజంపేట యూపీఎస్
కె.గోపాల్‌రెడ్డి	వి.ఆర్, కడప	బి.కొత్తకోట
ఎస్. గురునాథ్	వి.ఆర్, కడప	డబ్ల్యూపీఎస్–2 అన్నమయ్య

నిత్యాన్నదానానికి విరాళం

రాయచోటి టౌన్: రాయచోటి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో నిర్వహించే నిత్యా న్నదాన కార్యక్రమానికి కన్నడ భక్తుడు రూ.1,00,000 విరాళం సమర్పించారు. కర్నాటక రాష్ట్రం ఆహార భద్రత శాఖ మంత్రి కెహెచ్ ముని యప్ప ఆయన భార్య నాగరత్నమ్మ ఇటీవల శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భం గా ఇక్కడ నిర్వహించే నిత్యాన్నదానం కోసం విరాళం అందిస్తానని చెప్పారు. ఆయన ప్రతినిధితో రూ.1లక్ష స్కాన్ ద్వారా స్వామి వారి ఖాతాలో జమ చేశారు. ఈవో డీవీ రమణారెడ్డి పాల్గొన్నారు.



డబ్బును బ్యాంక్‌లో జమచేసి రశీదు అందిస్తున్న ఈవో రమణారెడ్డి

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలి

ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

పులివెందుల: రాజకీయ సాంప్రదాయాలకు టీడీపీ తూట్లు పొడిచి పోటీకి సిద్ధపడిందని ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనంపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామసు బ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలుచేయకుండా ప్రజ లందరినీ మోసం చేసిందన్నారు. సుపరి పాలనలో తొలి అడుగు అని ప్రజల ముందుకు వెళ్లి ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్నారన్నారు. ప్రజా వ్యతి రేకత వల్లే పులివెందులలో దాడులు, దౌర్జన్యం, ధన బలం, అధికార బలం ఉపయోగించి అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. వేల్పుల రాము, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లపై దాడులు హత్యాయత్నం చేసి వాహనాలు ధ్వంసం చేశారన్నారు. పులివెందు లలోని గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో భయా నక వాతావరణం సృష్టించి ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నా రు. పులివెందుల ప్రాంతం సస్యశ్యామలంగా ఉందంటే కేవలం వైఎస్ ఆర్, వైఎస్ జగన్ వల్లేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగితే గెలవ లేమని కూటమి నాయకులు డిసైడ్ అయ్యారన్నారు. ఎలక్షన్ కమీషన్, అధికార యంత్రాంగం ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగేలా చూడాన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

టీడీపీకి ఓటుతో బుద్ధి చెప్పండి

- జెడ్పీటీసీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించండి
- జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ఎన్నికల ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జెడ్పీటీసీ అభ్యర్థి హేమంత్‌రెడ్డిలు

పులివెందుల: సాధారణ ఎన్నికల ప్రచారంలో హామీలు ఇచ్చి మోసం చేసిన టీడీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొ న్నారు. మండలంలోని కనంపల్లె పంచాయతీలో బుధవారం ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రమేష్ యాదవ్‌లతో కలిసి ఇంటింటి జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న జరిగే జెడ్పీటీసీ ఎన్నిక లలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న హేమంత్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టీడీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా విఫలం చెందిందని విమ ర్శించారు. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌లు అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేస్తోంద న్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా ఒకేసారి రూ.20వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ పథకాన్ని ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నిం చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకు ఇస్తా మన్న పింఛన్ పథకం ఏమైందని ధ్వజమెత్తారు. పథ కాలు అమలు చేయలేని ప్రభుత్వాన్ని విమర్శిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ఈ జెడ్పీటీసీ ఎన్నికలను సజావుగా నిర్వహిస్తే ఎక్కడ ఓడిపోతామోనని వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడు లు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమ ర్శించారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న అక్ర మాలను, దాడులను అరికట్టడంలో పోలీసులు విఫల మయ్యారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులను బైండో వర్ పేరుతో పోలింగ్‌కు రాకుండా నియంత్రించే ప్ర యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దుర్మా ర్గాలను చేస్తున్న టీడీపీ నాయకులకు గట్టిగా బుద్ధి చెప్పాలంటే వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి హేమంత్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

కనంపల్లెలో ఘన స్వాగతం

మండలంలోని కనంపల్లె గ్రామంలో బుధవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ఘనంగా గ్రామ స్తులు స్వాగతం పలికారు. జెడ్పీటీసీ ఎన్నికల ప్రచా రంలో భాగంగా బుధవారం కనంపల్లెలో ఇంటింటి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఆయనకు విశేష ఆదరణ లభించింది. ప్రచారంలో భాగంగా జగ నన్న పాటకు మహిళలు నృత్యాలు చేస్తూ జై జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

హేమంత్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించండి

- వైఎస్సార్‌సీపీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు వై.ఈశ్వర ప్రసాద్‌రెడ్డి

పులివెందుల: ఈనెల 12వ తేదీన జరిగే జెడ్పీటీసీ ఉప ఎన్నికలలో పులివెందుల మండలం జెడ్పీ టీసీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు వై.ఈశ్వర ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో పులివెం దుల ఎంతో ప్రశాంతంగా ఉండేదన్నారు. ఎలాంటి దాడులు గానీ, దుస్సంఘటనలు గానీ జరగలేదని, అలాంటిది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు పెరిగిపో యాయన్నారు. మన పులివెందుల ప్రశాంతం గా ఉండాలంటే, మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని, ఇక్కడి ప్రాంతాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడుకో వాల్సిన అవసరం ఉందన్నారు.

గండికోట డ్యాంలో గుర్తుతెలియని మృతదేహం



గండికోట ప్రాజెక్టు వెనుక జలాల్లో గుర్తించిన మృతదేహం

కొండాపురం : గండికోట ప్రాజెక్టు నీటిలో రైల్వే వంతెన వద్ద గుర్తుతెలియని ఓ యువకుడు శవం బుధవారం లభ్యమైనట్లు కొండాపురం ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు.. మండలంలోని పాత కొండాపురం–ఏటూరు వైపు వెళ్లే పాతదారి వద్ద రైల్వే వంతెన సమీపంలో గండికోట జలాశయం వెనుక జలాల్లో 4.5 అడుగుల గుర్తుతెలియని మృత దేహం కనిపించడంతో గొర్రెల కాపరులు పోలీసులకు సమాచారం అందించారు. వారు చేరుకొని మృత దేహాన్ని బయటికి తీశారు. మృతుడు జీన్స్ ఫ్యాంట్ ధరించాడని, వయస్సు 20 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. వివరాలు తెలిస్తే ఎస్ఐ 9121100612, సీఐ 9121100611 ఫోన్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

కుక్కల దాడిలో మేక పిల్లల మృతి



కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె, మేక పిల్లలు

తొండూరు : మండలంలోని కోరవానిపల్లె గ్రామానికి చెందిన కొప్పల రామ్మోహన్‌కు చెందిన 22 గొర్రె, మేక పిల్లలు మంగళవారం అర్ధరాత్రి కుక్కల దాడిలో మృతి చెందాయి. ఈ సందర్భంగా బాధిత గొర్రెలకాపరి రామ్మోహన్ మాట్లాడుతూ గొర్రె, మేక పిల్లలు చనిపోవడంతో దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని నష్టాన్ని గుర్తించి, నష్టపరిహారం అందించాలని కోరారు.

పిడుగుపాటుకు గొర్రెలు మృతి

ముద్దనూరు : మండలంలోని చౌటిపల్లె సమీపంలో పిడుగుపడడంతో పది గొర్రెలు బుధవారం మృతి చెందాయి. బాధితుల సమాచారం మేరకు మంగళవారం రాత్రి భారీ మెరుపులతో కూడిన వర్షం కురిసి పిడుగుపడింది. గొర్రెల కాపరి సత్యనారాయణ పిడుగుపాటుకు స్పృహ కోల్పోయాడు. అదే సమయంలో మందలో వున్న పది గొర్రెలు మృతిచెందాయి. పిడుగుపాటుకు గురైన వ్యక్తి చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు.

ప్రతిభ చూపితేనే...భవిత మీదే..!

- విద్యార్థి విజ్ఞాన్ మంథన్‌కు దరఖాస్తుల ఆహ్వానం
- 6 నుంచి 11వ తరగతి విద్యార్థులకు అవకాశం
- ఎంపికైతే స్కాలర్‌షిప్, ప్రఖ్యాత పరిశోధన సంస్థల్లో ఇంటర్న్‌షిప్
- సెప్టెంబర్ 15 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు తుది గడువు

రిజిస్ట్రేషన్ ప్రారంభం	జూన్ 1, 2025
మాక్ పరీక్షలు	సెప్టెంబర్ 1
లెవల్ వన్ పరీక్ష	అక్టోబరు 28, 29, 30
లెవన్ టు పరీక్ష	నవంబర్ 7
పరీక్ష సమయం	ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు
ఫలితాల వెల్లడి	నవంబరు 27



ఇటీవల విద్యార్థి విజ్ఞాన్ మంథన్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్

కడప ఎడ్యుకేషన్ : విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేందుకు, వారిలో దాగిన సృజనాత్మక ఆలోచలు, ఆవిష్కరణల వైపు ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయి. ఎన్‌సీఈఆర్‌టీ, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం, విజ్ఞాన భారతి సంయుక్తంగా విద్యార్థి విజ్ఞాన్ మంథన్(వీవీఎం) పేరుతో జాతీయ స్థాయిలో ప్రతిభాన్వేషణ పరీక్ష నిర్వహిస్తున్నాయి. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం వరకు చదివే వారికి ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి భారతదేశ ప్రముఖ పరిశోధన సంస్థల్లో ఇంటర్న్‌షిప్, స్కాలర్‌షిప్ పొందే అవకాశం ఉంటుంది. ఇందుకుగానూ 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన దరఖాస్తుల పక్రియ ప్రారంభమైంది.

దరఖాస్తుల ఆహ్వానం

విద్యార్థి విజ్ఞాన్ మంథన్ ప్రవేశ పరీక్షలో పాల్గొనేందుకు ఆసక్తిగల విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ ఏడాది ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా, సెప్టెంబరు 30వతేదీ వరకు గడువు ఉంటుంది. ఆన్‌లైన్ పద్ధతిలో పాఠశాల స్థాయిలో పరీక్ష జరుగుతుంది. అందుబాటులో ఉన్న ఆండ్రాయిడ్, మొబైల్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్, డిజిటల్ పరికరాలతో ఏదైనా ఒక దాని ద్వారా అప్లికేషన్‌ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని ఇంటి నుంచే పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. ఈ పోటీపరీక్షను జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహిస్తారు. 6 నుండి 11(ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం)తరగతుల వరకు విడివిడిగా ఈ పరీక్ష ఉంటుంది. విద్యార్థుల ఆసక్తిని బట్టి తెలుగు, హిందీ, ఇంగ్లీషు తదితర భారతీయ భాషల్లో పరీక్ష రాయవచ్చు.

వంద మార్కులకు పరీక్ష

ఈ పరీక్షకు సంబంధించి మాక్ పరీక్షలను సెప్టెంబర్ 01వ తేదీ నుంచి నిర్వహిస్తారు. పాఠశాల స్థాయి ప్రధాన పరీక్ష అక్టోబరు 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఉంటుంది. ఇందులో ఉత్తీర్ణులైన వారికి సెకండ్ లెవెల్(ద్వితీయ పరీక్ష) పరీక్ష ఆన్‌లైన్‌లో ప్రోక్టరింగ్ విధానంలో పరిశీలకుల సమక్షంలో నవంబర్ 19వ తేదీన ఉంటుంది. పై రెండు పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య కాలంలో 90 నిమిషాల పాటు(గంటన్నర) రాయాల్సి ఉంటుంది. పరీక్ష రాసే ప్రతి విద్యార్థి ఒకసారి యాప్‌లో లాగిన్ అవ్వగలుగుతారు. పరీక్ష పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. లెవల్–1 ప్రధాన పరీక్షలో ప్రతి తరగతులకు సంబంధించిన వంద ప్రశ్నలుంటాయి. సెక్షన్–ఎలో విజ్ఞాన శాస్త్ర రంగంలో భారతీయ మేధావుల కృషి అంశంపై 20, సత్యేంద్రనాథ్ బోస్ జీవిత చరిత్రపై 20, సెక్షన్–బిలో 6 నుండి 11 తరగతుల విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టుల నుంచి 50, లాజిక్, రీజనింగ్ నుంచి 10 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో ఉత్తీర్ణులైన వారికి లెవల్ టు (ద్వితీయ పరీక్ష)లో 50 ప్రశ్నలు 100 మార్కులకు ఉంటాయి.

రాష్ట్ర స్థాయికి ఎంపిక ఇలా....

పాఠశాల స్థాయి ప్రాథమిక పరీక్ష రాసిన విద్యార్థుల్లో తరగతుల వారీగా ప్రతిభ చూపిన మొదటి 25 మందిని ఎంపిక చేస్తారు. 6–11 తరగతులకు గానూ మొత్తం 150 మందిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారు. అందులో ప్రతిభ చూపిన ప్రతి తరగతి నుంచి ముగ్గురు వంతున మొత్తం 18 మందిని జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారు. డిసెంబర్ 21 లేదా 28 లేదా జనవరి 4 తేదీల్లో ఏదో ఒక రోజు రాష్ట్ర స్థాయి పరీక్ష రాయాల్సి ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో ప్రతి తరగతి నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ. 5వేలు, రూ. 3వేలు, రూ. 2వేలతో పాటు మెమెంటో, సర్టిఫికేట్ అందజేస్తారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి మెమెంటో, ప్రశంసాపత్రం అందజేస్తారు. రాష్ట్రస్థాయి విజేతల్లో ప్రతి తరగతి నుంచి మొదటి ఇద్దరు విద్యార్థుల వంతున 12 మందిని జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారు. అకకడ ప్రతిభ చూపిన మొదటి ముగ్గురు విద్యార్థుల వంతున 18 మందిని విజేతలుగా ప్రకటిస్తారు. జాతీయ స్థాయి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతిగా వరుసగా రూ. 25వేలు, రూ.15వేలు, రూ. 10వేలతో పాటు మెమెంటో, ప్రశంసా పత్రంతో పాటు నెలకు 2000 చొప్పున సంవత్సరం పాటు భాస్కర ఉపకార వేతనం అందజేస్తారు. విద్యార్థి విజ్ఞాన్ మంథన్ 2025–26లో జాతీయ, జోనల్ స్థాయి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డీఆర్‌డీవో, ఇస్రో, సీఎస్ఐఆర్, బీఏఆర్‌సీ మొదలైన ప్రఖ్యాత జాతీయ ప్రయోగశాలలు, పరిశోధన సంస్థల్లో 1–3 వారాల పాటు ప్రత్యేక శిక్షణ, ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహిస్తారు.

వ్యక్తిగతంగా లేదా పాఠశాల నుంచి...



పరీక్ష రాయడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు వ్యక్తిగతంగా లేదా పాఠశాల నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. విద్యార్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.వీవీఎం.ఓఆర్‌జీ.ఇన్ వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వవచ్చు. ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పోటీతత్వాన్ని పెంచుకునేందుకు ఈ పరీక్ష దోహదపడుతుంది.

– ఆర్.శ్రీనివాసరెడ్డి, విద్యార్థి విజ్ఞాన్ మంథన్ జిల్లా కో ఆర్డినేటర్, వైఎస్సార్ జిల్లా

సృజనాత్మకతను వెలికి తీసేందుకు...



విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యార్థి విజ్ఞాన్ మంథన్ ఒక చక్కటి వేదికగా నిలుస్తుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. సైన్స్ పట్ల అభిరుచిని పెంచడం, వారిని శాస్త్రవేత్తలుగా తయారుచేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తోంది. ప్రభుత్వ, ఇతర యాజమాన్య ప్రైవేటు పాఠశాలలు కూడా పాల్గొనవచ్చు.

– డీవీ.సుబ్బానాయుడు, విద్యార్థి విజ్ఞాన్ మంథన్, జోనల్ కో ఆర్డినేటర్

హెచ్‌ఎంలు కృషి చేయాలి...



ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు విజ్ఞాన్ మంథన్ పరీక్షల్లో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి. ఈ పరీక్షలో ఉత్తీర్ణులతే స్కాలర్‌షిప్‌తో పాటు ప్రఖ్యాత పరిశోధన సంస్థల్లో ఇంటర్న్‌షిప్‌కు అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక చొరవ తీసుకుని పిల్లలకు అవగాహన కల్పించాలి.

– షేక్ షంషుద్దీన్, జిల్లా విద్యాశాఖ అధికారి

జూదరుల అరెస్టు

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక ఆంధ్ర కేసరి రోడ్డులో పేకాడుతున్న నలుగురిని టూటౌన్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. పేకాడుతున్నారని సమాచారం రావడంతో బుధవారం సాయంత్రం పోలీసులు దాడులు నిర్వహించారు. నలుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 20 వేలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

వైవీయూ ఆచార్యుడికి ఫెలోషిప్



జర్మన్ దేశ అధ్యక్షుడితో వసుగోవర్ధన్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్ : వైవీయూ ఆచార్యులు డాక్టర్ పి.వాసుగోవర్ధనరెడ్డికి జర్మనీలో అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ ఫౌండేషన్ ఇచ్చే ఫెలోషిప్ దక్కింది. ఈ ఏడాది మే 1వ తేదీ నుంచి జూలై 31వ తేదీ వరకు జర్మనీలో గోవర్ధన్‌రెడ్డి ప్రొఫెసర్ రెనే విల్హెల్మ్ మార్గదర్శకత్వంలో అసమాన ఆర్గానోక్యాటాలిసిస్లోపై పరిశోధన చేశారు. డాక్టర్ రెడ్డి ఎన్–హెపిరో సైక్లిక్ కార్బెనెస్ ఉత్ప్రేరక అనువర్తనాల పనితీరును గుర్తించి ఆ రంగంలో స్థిరమైన వృద్ధి ఫలితాలను తెచ్చారు. డాక్టర్ పి.వాసుగోవర్ధనరెడ్డి గతంలోనూ ప్రొఫెషనల్, నెట్ వర్కింగ్ ఈవెంట్లలో భాగస్వామ్యులయ్యారు. జర్మనీలో ఆయన పరిశోధనలకు ఫెలోషిప్ దక్కింది. ఈ సందర్భంగా యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, కుల సచివులు ఆచార్య పి పద్మ, ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

బి.మఠం రాజగోపురంపై కలశాల ఏర్పాటు



నూతన కలశాలతో మఠం నిర్వాహకులు

బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రం పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం దక్షణ రాజగోపురానికి నూతన కలశాలను బుధవారం ఏర్పాటు గతంలో రాజగోపురంపై కలశాలను కోతులు విరగకొట్టడంతో దేవస్థానం నిర్వాహకులు నూతన కలశాలు ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

సుండుపల్లె : అక్రమంగా తరలిస్తున్న పది ఎర్రచందనం దుంగలను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు సానిపాయి అటవీశాఖ అధికారి వై.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వివరాలలోకి వెళ్లితే.. రాయవరం సెక్షన్ సుండుపల్లె బీట్ పరిధిలోని సద్దికుల్లవంక చెక్‌పోస్టు దగ్గర అటవీశాఖ అధికారులు నాకాబందీ నిర్వహించారు. ఒక హుండాయ్ కారు వేగంగా వచ్చి బారిగేట్ వేసిన విషయం పసిగట్టి సుండుపల్లె మార్గంలోకి వెళ్లగా అటవీ సిబ్బంది వెంబడించారు. సిబ్బందిని చూసి వాహనాన్ని నిలిపి ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. వాహనం తనిఖీ చేయగా అందులో 326 కేజీలు గల పది ఎర్రచందనం దుంగలున్నాయి. ఎర్రచందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకుని పారిపోయిన వ్యక్తుల కోసం గాలిస్తున్నట్లు ఎఫ్ఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వాటి విలువ దాదాపు రూ.6 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ తనిఖీలో రాయవరం డీవైఆర్ఓ రమేష్‌బాబు, ఎఫ్‌బీఓ అంజన స్వామి, గౌషా, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

థర్మాకోల్ ప్లేట్లలో ఆహారం తింటే ప్రమాదం



చిన్నమండెం : థర్మాకోల్ పేట్లలో ఆహారం తీసుకుంటే ప్రమాదమని ఆహార భద్రతా అధికారి వెంకటరెడ్డి అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ చిన్నమండెం మండల కేంద్రంలో ఇటీవల పానీపూరీ విక్రయిస్తున్న దుకాణాల్లో థర్మాకోల్ ప్లేటు వాడుతున్న విషయం గమనించి వ్యాపారులను మందలించామని తెలిపారు. వినియోగదారుల నుంచి ఇటీవల ఫిర్యాదులు వసుత్నాన్నయని తెలిపారు. జనాల బలహీనతలతో వ్యాపారం చేయకూడదని, మండల వ్యాప్తంగా పానీపూరీ దుకాణాలపై తనిఖీలు చేపట్టామన్నారు. వేడిగా ఉన్న కట్‌లెట్, పానీపూరీ తదితర ఫాస్ట్‌ఫుడ్ థర్మాకోల్ ప్లేట్లలో ఇవ్వడం గుర్తించామన్నారు. వాటిలో ఆహారం తీసుకుంటే ప్లాస్టిక్ కణాలు వేడికి ఆహార పదార్థాల్లో కలిసి కడుపులోకి వెళ్తాయని, కాలేయం దెబ్బతిని ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. క్రమంగా క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. స్టీలు పాత్రలే వాడాలని, పానీపూరి తయారీలో నాణ్యత విలువలు పాటించాలని సూచించారు.

ఊయలే.. ఉరితాడై

– గొంతుకు బిగుసుకుపోయి బాలిక మృతి



తల్లి ఒడిలో మృతురాలు ఆరీఫా

జమ్మలమడుగు : సరదాగా ఆడుకునే ఊయలే.. గొంతుకు బిగుసుకుపోయి ఆరీఫా(9) ప్రాణం తీసింది. అల్లారు ముద్దుగా పెంచుకున్న పాప చనిపోవడంతో ఇంటిల్లిపాదీ కన్నీరు మున్నీరయ్యారు. ఎర్రగుంట్ల పట్టణం వినాయకనగర్ కాలనీలో జరిగిన ఈ సంఘటన స్థానికులను విషాదంలో నింపింది. సీఐ నరేష్ బాబు వివరాల మేరకు.. వినాయకనగర్ కాలనీలో నివాసముంటున్న అలీబాషా స్థానిక నాపరాయి గనిలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈయన కుమార్తె ఆరీఫా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. సాయంత్రం స్కూల్‌నుంచి వచ్చిన ఆరీఫా ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఊయలతో సరదాగా ఆడుకుంటోంది. ఈ సందర్భంగా చీర ఊయల మెడకు బిగించుకుపోవడంతో ఊపిరాడక మరణించింది. ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు పాపను చూసి స్పృహ కోల్పోయిందని భావించి ఆసుపత్రికి తీసుకుపోయారు. వైద్యులు పరీక్షించి ఆరీఫా మృతిచెందినట్లు ధ్రువీకరించారు. పాప మరణం స్థానికులను కలవరపెట్టింది.

మహిళ అదృశ్యం



దొరసానమ్మ (ఫైల్)

బి.కోడూరు : మండలంలోని మున్నెల్లి పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామానికి చెందిన కొండా దొరసానమ్మ ఈ నెల 3వతేదీ నుంచి కనిపించడం లేదని తండ్రి కొండావెంకటరామిరెడ్డి ఫిర్యాదు చేసినట్లుఎస్ఐ సురేష్ తెలిపారు. ఆయన వివరాల మేరకు... తనపై దొంగతనం మోపారని మనస్తాపానికి గురైన దొరసానమ్మ ఈ నెల 3న ఇంటి నుంచి వెళ్లిపోయింది. గాలించినా ఆచూకీ తెలియకపోవడంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గతంలోనూ ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి వస్తుంటుందని వెంకటరామిరెడ్డి తెలిపారని ఎస్ఐ పేర్కొన్నారు.

చేనేతలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

వైఎస్సార్‌సీపీ పద్మశాలీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జింకా విజయలక్ష్మి



ప్రొద్దుటూరు : రాష్ట్రంలో చేనేతలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని వైఎస్సార్‌సీపీ పద్మశాలీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జింకా విజయలక్ష్మి తెలిపారు. విలేకరులతో బుధవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో లక్ష కుటుంబాలు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. 2014లో చేనేతలకు చంద్రబాబు ఇచ్చిన 25 హామీలు బుట్టదాఖలు చేశారని విమర్శించారు. 2024 మేనిఫెస్టోలో చేనేతలకు ఉచిత విద్యుత్, జీఎస్టీ ఫ్రీ హామీలిచ్చినా వాటిని అమలు చేయలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేసిన అన్ని సంక్షేమ పథకాలను తాము ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబు ఏడాదిన్నర గడచినా ఇవ్వలేదని విమర్శించారు. ఆప్కోను నిర్వీర్యం చేసి, చేనేత వ్యవస్థను అధఃపాతాళానికి తొక్కారని, వారంతా మళ్లీ ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరేపిస్తున్నారని సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో జగనన్న ప్రతి చేనేత కుటుంబానికి రూ.24 వేల చొప్పున ఐదేళ్లు రూ.1,20,000లు వారి ఖాతాల్లో నేరుగా జమ చేశారన్నారు. నేతన్న నేస్తం పథకం ద్వారా రూ.983 కోట్లు ఆర్థిక సాయం అందించారని, కరోనా కష్ట కాలంలోనూ ఈ మొత్తం అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆప్కో వస్త్రాలను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సంస్థల ద్వారా పరిచయం చేసి చేనేతలను అగ్రగామిగా నిలిపారని తెలిపారు. వెంకటగిరి, మాధవరం, ధర్మవరం, మంగళగిరి, పెడన వంటి ప్రాంతాల్లో చేనేతలకు రెండు సెంట్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేయకుండా.. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సామాజిక మాధ్యమాలే వేదికగా మోసాలు

ఎస్పీ ఈజీ.అశోక్‌కుమార్



కడప అర్బన్ : సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగించేందుకు టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేస్తున్నారని వైఎస్సార్ కడప జిల్లా ఎస్పీ ఈజీ.అశోక్ మార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ పెట్టుబడి మోసాల కేసులు నమోదవుతున్నాయని, డబ్బులు మోసమోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోసగాళ్లు ముందుగా 'ఇన్వెస్ట్ చేసి డబ్బు డబుల్ చేసుకోండి' అంటూ లింకులు పంపుతారని, మీరు పెట్టుబడిగా పెట్టిన రూ.1000 లేదా రూ.2000కు ముందు డబుల్ నగదు ఇచ్చినట్లు చూపి నమ్మిస్తారన్నారు. తర్వాత భారీ లాభాల కోసం డిపాజిట్లు చేయమని చెప్పి మోసం చేస్తారన్నారు. అనంతరం యాప్ లింక్ బ్లాక్ చేయడం, డబ్బు విత్‌డ్రా కాకుండా చేయడం చేస్తారని తెలిపారు. వాట్సాప్ ద్వారా ఓ మహిళ రూ.1.98కోట్లు, మరో యువకుడు రూ.17 లక్షలు నష్టపోయారని తెలిపారు. ఓ యువకుడికి మ్యాట్రిమోనీ ద్వారా ఆన్‌లైన్‌లో పరిచయమైన యువతి షేర్ మార్కెట్ ట్రేడింగ్‌లో గ్యారెంటీ ప్రాఫిట్ట్ అంటూ చెప్పి నమ్మించడంతో లక్షల రూపాయలు నష్టపోయినట్లు తెలిపారు. ఆర్‌బీఐ, ఎస్‌బీఐ వంటి చట్టబద్ధ సంస్థల నుంచి గుర్తింపు పొందని యాప్‌లలో డబ్బు పెట్టిమోసపోవద్దని సూచించారు. మోసానికి గురైతే సైబర్ క్రైమ్ సెల్ లేదా 1939కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

భక్తిభావంపై రాజకీయ కుట్ర

స్నానాల ఘాట్ తొలగించేందుకు యత్నం



స్నానాలఘాట్ వద్ద గుమికూడిన భక్తులు

సాక్షి టాస్క్‌ఫోర్స్ : కూటమి నేతల కక్ష పూరిత రాజకీయాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. తమ రాజకీయ ప్రాబల్యం నిరూపించుకునేందుకు చివరికి భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకు వెనుకాడటంలేదు. ఈ కోవలోనే బద్వేల్‌కు సమీపంలో సగిలేరు ఒడ్డున ఓ వైఎస్సార్‌సీపీ నేత ఏర్పాటుచేసిన స్నానాల ఘాట్‌ను తొలగించేందుకు కుట్రపన్నారు. ఈ సమయంలో భక్తులు అడ్డుపడటంతో వెనుదిరిగారు. మంగళవారం రాత్రి సమయంలో చోటు చేసుకున్న ఈ చర్య రెవెన్యూ అధికారులు చేసిందా లేక అధికార పార్టీ నాయకులు చేసిందా? అనేది అంతుపట్టడం లేదు.

ఘాట్ తొలగించేందుకు యత్నం

మండలంలోని కొంగలవీడు సమీపంలో సగిలేరు ఒడ్డున వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వంకెలపోలిరెడ్డి సుమారు రూ.12 లక్షల సొంత నిధులతో స్నానాల ఘాట్ ఏర్పాటు చేయించారు. ఈ ఘాట్‌ను గతేడాది నవంబర్ 11న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధల చేతులమీదుగా ప్రారంభించారు. బద్వేల్ పరిసర ప్రాంతాల్లో మొట్టమొదటిసారిగా నదీ పరివాహక ప్రాంతంలో ఘాట్ ఏర్పాటు చేయడంతో గతేడాది శివునికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో వందలాది మంది భక్తులు, అయ్యప్ప దీక్షాపరులు, మహిళలు నదీస్నానాలు చేరశారు. దీపాలు నదిలో వదిలి భక్తిభావంతో పరవశించిపోయారు. దీంతో ఘాట్ ఏర్పాటు చేయించిన వైఎస్సార్‌సీపీ నేత పోలిరెడ్డికి చుట్టు పక్కల ప్రాంతాల్లో మంచి పేరు లభించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. టీడీపీ నేతలు పోలిరెడ్డిని టార్గెట్ చేశారు. సిద్దవటం రోడ్డులో తన కుటుంబసభ్యులు నిర్మించుకున్న ఇళ్లకు అనుమతులు లేవంటూ నోటీసులు ఇచ్చి సీజ్ చేశారల్లే ఘటన మరువకముందే భక్తుల సౌకర్యార్థం నిర్మించిన స్నానాల ఘాట్‌ను తొలగించాలని రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ వ్యవహారం జేసీ కోర్టులో నడుస్తోంది. అవేమీ పట్టించుకోకుండా రాత్రి సమయంలో జేసీబీతో వచ్చి స్నానాలఘాట్ వద్ద ఏర్పాటుచేసిన గదిని తొలగించేందుకు యత్నించారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వారు గమనించి ఘాట్‌ను తొలగించకుండా అడ్డుకున్నారు. దీంతో చేసేది లేక తొలగించేందుకు వచ్చిన వారు వెనుదిరిగారు.